క్లుప్తంగా

చిన్నారులకు బాసటగా మున్సిపల్ ఉద్యోగులు



ఫిక్స్‌డ్ డిపాజిట్ ధ్రువ పత్రం అందజేస్తున్న మున్సిపల్ ఉద్యోగులు

హుజూర్‌నగర్ : ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మున్సిపల్ అవుట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికుడు మేళ్లచెరువు రవి కుటుంబానికి తోటి ఉద్యోగులు బాసటగా నిలిచారు. బుధవారం మున్సిపల్ రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు.. రవి ఇద్దరి కుమార్తెల పేరుమీద రూ.60 వేలను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి పాస్ బుక్ ధ్రువ పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు.

సత్యనారాయణరెడ్డి మృతికి సంతాపం



సత్యనారాయణరెడ్డి (ఫైల్)

చిలుకూరు : ఆల్ర్టా పెయింట్స్ ఎండీ దేవరం సైదిరెడ్డి తండ్రి సత్యనారాయణరెడ్డి(80) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన స్వగ్రామమైన చిలుకూరు మండలంలోని నారాయణపురం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. సత్యనారాయణ రెడ్డి మృతి పట్ల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

అవయవ దానంతో పునర్జన్మ



రాజారావు నుంచి అవయవదాన హామీ పత్రం తీసుకుంటున్న సంస్థ సభ్యులు

మునగాల : శరీర అవయవ దానంతో పునర్జన్మ లభించినట్లు అవుతుందని సూర్యాపేట పట్టణానికి చెందిన స్పందన శరీర అవయవ దాన సంస్థ అధ్యక్షుడు గుండా రమేష్ అన్నారు. మునగాలకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అర్వపల్లి రాజారావు శరీర అవయవ దాన హామీ పత్రాన్ని వాసవీక్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అవయవదాన సంస్థ సభ్యులకు అందజేశారు. స్పందన అవయవ దాన సంస్థ ప్రధాన కార్యదర్శి మిట్టకోలు కోటయ్య, సామాజిక వేత్త రమేష్, వాసవీ క్లబ్ అంతర్జాతీయ వైస్ ప్రెసిడెంట్ వంగవేటి వెంకటగురుమూర్తి, ఆర్యవైశ్య ప్రముఖులు పీవీడీ.ప్రసాద్ కాపర్తి మణికంఠకుమార్, బ్రహ్మదేవర అఖిల్, సంతోష్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం



హోమం నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ మురళీకృష్ణ, భక్తులు

అనంతగిరి : మండల కేంద్రంలో గల శ్రీహరిహర అయ్యప్ప దేవాలయ మూడవ వార్షికోత్సవాన్ని బుధవారం ఆలయ చైర్మన్ కొండపల్లి మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో పందిరి వీరయ్య, యరసాని కుమార్, గరిడేపల్లి ఉపేందర్, ఈదుల కృష్ణయ్య, యాదగిరి, కోటయ్య, గాధం శ్రీను, సంగబోయిన ఉపేందర్, గవిని రామకృష్ణ, యరసాని రవి, యత్తపు యశ్వంత్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

శేఖర్ ఆశయసాధనకు కృషిచేయాలి



శేఖర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్నేహితులు

చిలుకూరు : చిలుకూరు గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు అంబటి శేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. 1996–97లో శేఖర్‌తో పాటు కలిసి చదువుకున్న బాల్యమిత్రులంతా కలిసి లక్ష రూపాయలతో బుధవారం దిశదిన కర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. శేఖర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

హుజూర్‌నగర్ : పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎల్‌టీ 5 విద్యుత్ వైర్ లైను ఏర్పాటు పనులు చేపడుతున్నందున గురువారం గాంధీ పార్క్, పీర్ల కొట్టం, లింగగిరి రోడ్డు, గోవిందపురం, రెడ్డి బజార్ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రాం ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పునరుద్ధరణపై రైతన్న చూపు

- 2025లో కోదాడ పీఏసీఎస్‌లో పలు సహకార సంఘాల విలీనం
- నాడు అప్పుల భారంతో నిర్ణయం
- నేడు సభ్యుల సంఖ్య పెరగడంతో పాటు ఆర్థిక పరిపుష్టిగా గ్రామాలు
- అన్ని వసతులున్నాయి.. పునరుద్ధరించాలని రైతుల డిమాండ్



తొగర్రాయిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం

కోదాడరూరల్ : కోదాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గతంలో విలీనమైన సంఘాల పునరుద్ధరణపై రైతన్నలు ఆశగా ఎదురుచూస్తున్నారు. పాత సంఘాలను పునరుద్ధరించాలని కోదాడ పీఏసీఎస్ పరిధిలో ఉన్న రైతులు డిమాండ్ చేస్తున్నారు. పాత సంఘాలనే ఏర్పాటు చేస్తే తమకు దూరభారం తగ్గి సమయం ఆదా అవుతుందని అంటున్నారు. ఒకే సంఘంలో ఎక్కువ మంది రైతులు ఉంటే కావాల్సిన ఎరువులు సరిపడా అందడం లేదని, వేర్వేరు సంఘాలు ఉంటే ఎక్కువ స్టాక్ వస్తుందని చెబుతున్నారు. నాడు సరైన నిర్వహణ లేక సంఘాలు అప్పుల్లో ఉన్నాయని ప్రస్తుతం సభ్యుల సంఖ్య పెరిగిందని తద్వారా సంఘాలను అభివృద్ధి చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయని అంటున్నారు. కాగా, ప్రస్తుతం కోదాడ పీఏసీఎస్ కింద మున్సిపాలిటీ పరిధిలో ఉన్న బాలాజీనగర్, శ్రీరంగాపురం, లక్ష్మీపురం, కొమరబండ, తమ్మరబండపాలెం మండలంలోని అల్వాలపురం, గుడిబండ, తొగర్రాయి, గణపవరం, కూచిపూడి, కూచిపూడితండా గ్రామాలు ఉన్నాయి.

2005లో విలీనం..

గతంలో ఉన్న కొమరబండ, తమ్మరబండపాలెం, గుడిబండ, తొగర్రాయి, గణపవరం, కూచిపూడి సహకార సంఘాల్లో రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించకపోవడం, పాలకవర్గాలు, సిబ్బంది చేసిన పొరపాట్లతో అవి అప్పుల్లోకి వెళ్లాయి. దీంతో 2005 ఇన్‌బ్యాలెన్స్ కింద ఆయా సంఘాలను కోదాడ పీఏసీఎస్‌లో విలీనం చేశారు.

భవనాలకు మరమ్మతులు..

అయితే మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పట్టణం, గ్రామాలతో పాటు పక్కనే ఉన్న అల్వాలపురాన్ని కోదాడ సంఘంలోనే ఉంచాలని, గుడిబండ, తొగర్రాయి, గణపవరం, కూచిపూడిని ప్రత్యేక సహకార సంఘాలను మాత్రం తిరిగి ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల రైతుల కోరుతున్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో ఉన్న పాత భవనాలను మరమ్మతులు చేయించారు. ఎరువులు, ధాన్యం నిల్వ చేసేందుకు గోడౌన్లు కూడా ఉన్నాయి. ఈ విషయాన్ని రైతులు స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, డీసీసీబీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి విన్నవించుకోగా వారు సానుకూలంగా స్పందించినట్లు రైతులు తెలిపారు.

ఆర్థిక పరిపుష్టితో నాలుగు గ్రామాలు..

మండలంలోని గుడిబండ, తొగర్రాయి, గణపవరం, కూచిపూడి గ్రామాలు.. సంఘాల ఏర్పాటుకు కావాల్సిన సభ్యుల సంఖ్యతో పాటు ఆర్థిక పరిపుష్టిని కలిగి ఉన్నాయి. ప్రస్తుతం కోదాడ సంఘంలో గుడిబండ గ్రామం నుంచి 1007 మంది సభ్యులు.. పంట రుణాలు, ఎల్‌టీ రుణాలు మొత్తం రూ. 2 కోట్ల 69 లక్షల 84 వేల 390 తీసుకున్నారు. తొగర్రాయి నుంచి 1153 మంది రైతులు పంట, ఎల్‌టీ రుణాలు కలిపి రూ.7,40,92662, గణపవరం నుంచి 981 మంది రైతులు రూ. రెండు రుణాలను కలిపి రూ.3, 40, 47,477, కూచిపూడి, తండాల నుంచి 679 మంది రైతులు రూ.2, 23, 76, 175 రుణాలను తీసుకొని సకాలంలో చెల్లిస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

పునరుద్ధరిస్తేనే రైతులకు ప్రయోజనం



పాత పీఏసీఎస్‌లను పునరుద్ధరిస్తేనే రైతులకు ప్రయోజనం కలుగుతుంది. లోన్లు తీసుకునేటప్పుడు.. రెన్యూవల్‌కు, తిరిగి చెల్లించేటప్పుడు రైతులు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోదాడకు వెళ్లాల్సి వస్తోంది. మా గ్రామంలోనే పీఏసీఎస్ ఉంటే మాకు ఆ ఇబ్బందులు తప్పుతాయి. ఈ విషయాన్ని ఎమ్మెల్యే, మంత్రి, డీసీసీబీ చైర్మన్‌కు కూడా తెలిపాం.

– ఇర్ల సీతారాంరెడ్డి, గణపవరం

రూ.7 కోట్లకు పైగా రుణాలు తీసుకున్నాం



కోదాడ పీఏసీఎస్ పరిధిలో ఉన్న తొగర్రాయి గ్రామం నుంచే రైతులు రూ.7 కోట్లకు పైగా వ్యవసాయ సంబంధిత రుణాలు తీసుకున్నారు. మా గ్రామంలో సంఘాన్ని పునరుద్ధరిస్తే మా గ్రామ రైతులకు ప్రయోజనం కలుగుతుంది.

– అమరనాయని వెంకటేశ్వరరావు, తొగర్రాయి

పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం



మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : బడుగు బలహీన వర్గాలు, రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర బడ్జెట్ ఉందని బీజేపీ మండల అధ్యక్షుడు విజయ్ అన్నారు. కేంద్రం బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం చింతలపాలెంలో బీజేపీ ఆధ్వర్యంలో పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లోని కేటాయింపులు మధ్య తరగతి, ఉద్యోగస్తుల జీవితాలను మెరుగుపరిచే విధంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు లింగరాజు, బాల వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వర్లు, కె.రమేష్, కె.మస్తాన్ రెడ్డి, బి.నాగరాజు, కె.వెంకటేశ్వర్లు, కె.సత్యనారాయణరెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

‘డబుల్’ ఇళ్ల వద్ద సీపీఎం నిరసన



డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని సీతారాంపురంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి వెంటనే అర్హులకు పంపిణీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్ కోరారు. ప్రభుత్వం ఇళ్ల పంపిణీని పట్టించుకోకపోవడంపై బుధవారం డబుల్ రూం ఇళ్ల వద్ద పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఇప్పటికి ముగ్గురు కాంట్రాక్టర్లు మారినా ఇళ్ల నిర్మాణం పూర్తికాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర, పార్టీ నాయకులు గోపి, నరసింహాచారి, గోపరాజు, సైదమ్మ, శ్రీనివాస్, సైదులు, నరసమ్మ, వీరాస్వామి, బుచ్చయ్య, శ్రీను, కనకయ్య, మట్టయ్య, సామ్రాజ్యం, చంద్రయ్య, దస్తగిరి, సతీష్, ప్రవీణ్, రాజు, కొండలు, రమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మోదీ వ్యాఖ్యలపై ఖండన



వెలిదండలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

గరిడేపల్లి : పార్లమెంటులో రాహుల్ గాంధీని ప్రధాని నరేంద్ర మోదీ అర్బన్ నక్సలైట్ అని అనడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బుధవారం గరిడేపల్లి మండలంలోని వెలిదండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ, సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుల నియోజకవర్గ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు మాట్లాడారు. రాహుల్ గాంధీని చూసి ప్రధాని మోదీ రోజురోజుకూ భయపడుతున్నారని, అందుకే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో చనగాని సాంబయ్య, ములకలపల్లి కాశయ్య, మామిడి శ్రీను, సాంబయ్య, మీసాల వెంకటేశ్వర్లు, గండు ఎల్లయ్య, జగన్, వెంకన్న, తిరపయ్య, వీరప్రసాద్, రాజు, వెంకన్న, రామారావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

గరిడేపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్టాటికల్ ఆఫీసర్ వీరయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీదేవి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో రికార్డులు, రిజిస్టర్లను, మాత శివు సంరక్షణ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మండలంలోని అబ్బిరెడ్డిగూడెం సబ్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఆస్పత్రుల్లో రికార్డుల నిర్వణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల వైద్యాధికారి నరేష్, వ్యాక్సిన్ కోల్డ్ చైన్ మేనేజర్ లతీఫ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

10 నుంచి నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

మునగాల : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈనెల 10వ తేదీ నుంచి చేపట్టబోయే ఆల్బెండజోల్ మాత్రల పంపిణీపై బుధవారం మండలంలోని రేపాల పీహెచ్‌సీ ఆవరణలో ఆశా వర్కర్లు, సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రభుత్వ ఉపాధ్యాయులకు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి భాస్కర్‌రాజు, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

23న పాటల పోటీలు

హుజూర్‌నగర్ : మహా శివరాత్రి సందర్భంగా గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో ఈనెల 23న స్పందన నాట్య కళామండలి ఆధ్వర్యంలో పాటల పోటీలు నిర్వహించనున్నట్లు నాట్య కళామండలి అధ్యక్షుడు కొట్టు లక్ష్మీనారాయణ (బాబు) తెలిపారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ఈ పోటీల్లో ఎస్పీ బాలు పాడిన పాటలకే ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. విజేతలకు వరుసగా రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు, రూ.2 వేలు నగదు బహుమతులుగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంట్రీ ఫీజ్ రూ.150 చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జి.రామయ్య, రామకృష్ణ ప్రసాద్, జి.వేంకటేశ్వర్లు, శ్రీను, లింగయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బేతవోలు రేషన్ డీలర్ మృతి



గజ్జి సువర్ణ(ఫైల్)

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన రేషన్ డీలర్ గజ్జి సువర్ణ (55) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతి పట్ల తహసీల్దార్ ధ్రువకుమార్, డిప్యూటీ తహసీల్దార్ కరుణ శ్రీ, ఆర్ఐ మంత్రి ప్రగడ సీతారామచందర్‌రావు, రేషన్ డీలర్లు, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, మండల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలిపారు.

తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు

నడిగూడెం : రానున్న వేసవిలో తాగు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఇర్ఫాన్ తెలిపారు. బుధవారం మండలంలోని తెల్లబల్లి, ఎకలాస్‌ఖాన్‌పేట గ్రామాల్లో నీటి ట్యాంకులు, పైపులైన్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. పైపులైన్ లీకేజీలకు, చేతి పంపులకు మరమ్మతులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపీఓ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీప్రవళిక, శోభన్‌బాబు, సిబ్బంది ఉన్నారు.

మాసీ సర్పంచ్ సీతారాంరెడ్డికి నాయకుల నివాళి



కొణతం సీతారాంరెడ్డికి నివాళులర్పిస్తున్న తిప్పన విజయసింహారెడ్డి, తదితరులు

నేరేడుచర్ల : నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సీతారాంరెడ్డి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. బుధవారం పలువురు నాయకులు సీతారాంరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 23 ఏళ్ల పాటు ఏకతాటిగా సర్పంచ్‌గా పని చేసిన సీతారాంరెడ్డి అందరికీ సుపరిచితుడు కావడంతో ఆయనను కడసారిగా చూసేందుకు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నివాళులర్పించిన వారిలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, తెలంగాణ మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, కొణతం వెంకట్‌రెడ్డి, సీతారాంరెడ్డి, లచ్చిరెడ్డి, నారాయణరెడ్డి, రాంరెడ్డి, మాదవరెడ్డి, చిట్టిబాబునాయక్ తదితరులు ఉన్నారు.

రెడ్డి కులస్తులపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

చిలుకూరు : రెడ్డి కులస్తులను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఉద్దేశపూర్వకంగానే విమర్శిస్తున్నారని, ఆయన వ్యాఖ్యలను రెడ్డి సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘం సభ్యులు తెలిపారు. బుధవారం చిలుకూరులో వారు విలేకరులతో మాట్లాడారు. ఓసీలకు రిజర్వేషన్ రద్దు చేయాలని తీన్మార్ మల్లన్న కుట్ర పన్నుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ హోదాలో ఉన్న మల్లన్న నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. తక్షణమే మల్లన్న తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేకుంటే తగిన గుణపాఠం చెబుతామన్నారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుజ్జుల నర్సిరెడ్డి, ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు గంగిరెడ్డి నాగిరెడ్డి, గంగిరెడ్డి సైదిరెడ్డి, నాగిరెడ్డి నర్సిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, కోటిరెడ్డి, సీతారాంరెడ్డి, రాజీవ్‌రెడ్డి, అచ్చిరెడ్డి, మల్సూర్‌రెడ్డి, గోపిరెడ్డి, వీరారెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాపిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మఠంపల్లి : మండలంలోని కృష్ణాతండాకు చెందిన భూక్యా నాగుకు మంజూరైన రూ.27 వేలు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బుధవారం కాంగ్రెస్ మండల నాయకులు బానోతు శంకర్‌నాయక్, భూక్యా భజన్‌నాయక్ బాధిత కుటుంబానికి అందజేశారు. నాయకులు బాలాజీనాయక్ తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- సైబర్‌క్రైమ్ ఇన్‌చార్జ్ డీఎస్పీ శ్రీనివాసరావు



మునగాల : అవగాహన కల్పిస్తున్న సైబర్ క్రైమ్ ఇన్‌చార్జ్ డీఎస్పీ శ్రీనివాసరావు

మునగాల : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ ఇన్‌చార్జ్ డీఎస్పీ ఎస్.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించి మాట్లాడారు. విద్యార్థులు సైబర్ మోసాలకు గురికావద్దని, తమ తల్లిదండ్రులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైన సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని కోరారు. ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మునగాల సీఐ డి.రామకృష్ణారెడ్డి, ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్, స్థానిక ఏఎస్ఐ కె.శ్రీనివాసరెడ్డి, పోలీసు సిబ్బంది శివ, జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

హుజూర్‌నగర్‌రూరల్ : సైబర్ నేరాల నివారణపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ ముత్తయ్య అన్నారు. బుధవారం మండలంలోని లింగగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాల నివారణపై పోలీస్ కళాజాతా బృందం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఏఎస్ఐ రమేష్, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి, కానిస్టేబుళ్లు జహీరుద్దీన్, గురువయ్య, పోలీస్ కళాబృందం యల్లయ్య, గోపయ్య, గురులింగం, ఈశ్వరాచారి, కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్



ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

మునగాల : కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, అసంఘటిత కార్మికులకు వ్యతిరేకంగా ఉందని సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ బుధవారం మండల కేంద్రంలోని గణపవరం క్రాస్ రోడ్డులో సీపీఎం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, జె.విజయలక్ష్మి, బచ్చలకూరి స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, డి.వెంకటరెడ్డి, బి.కృష్ణారెడ్డి, డి.స్టాలిన్ రెడ్డి, ఎస్.పిచ్చయ్య, నందిగామ సైదులు, లింగయ్య, ఎం.వెంకటాద్రి, వెంకన్న, నర్సయ్య పాల్గొన్నారు.

బీసీలకు 56 శాతం రిజర్వేషన్ కల్పించాలి



హుజూర్‌నగర్‌లో ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న బీసీ హక్కుల సాధన సమితి నాయకులు

హుజూర్‌నగర్ : స్థానిక సంస్థల్లో బీసీలకు 56 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆర్డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన విధంగా ముస్లింలతో కలిపి 56 శాతం బీసీల జనాభా ఉందని, ఈ జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, కందుల వెంకటేశ్వర్లు, సమితి నాయకులు దొంతగాని సత్యనారాయణ, గోపనబోయిన వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్, జక్కుల అంజయ్య, కర్నె శ్రీనివాస్, రమణ తదితరులు పాల్గొన్నారు

జనగణన సర్వేలో కుల గణన చేర్చాలి

కోదాడరూరల్ : దేశవ్యాప్తంగా చేపట్టబోయే జనగణన సర్వేలో కులగణను కూడా చేర్చాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు అన్నారు. ఈమేరకు బుధవారం కోదాడ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీఓ సూర్యనారాయణకు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మేకల శ్రీనివాసరావు, లతీఫ్, బీసీ సంఘం నాయకులు ఉప్పతల శ్రీనివాస్, గౌరీనాయుడు, టి.శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి లోనుకావద్దు



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న వ్యక్తిత్వ వికాస నిపుణుడు వేణుగోపాల్‌రెడ్డి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : పదవ తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కావద్దని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు టి.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. చింతలపాలెం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు బుధవారం చింతలపాలెంలోని జెడ్పీ హైస్కూల్‌లో జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ అంత్ రెడ్డి, ఎంపీడీఓ భూపాల్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాసరావు, పాఠశాలల ప్రతినిధులు ఆర్.ప్రసాద్, పవన్, వేణు, వెంకటేశ్వరరావు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మోర్తాల నాగిరెడ్డి, ఆర్ శ్రీకాంత్, గంజి హనుమంతరావు, పల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గురప్ప ఆలయం.. పునఃప్రతిష్ఠకు సిద్ధం



ముస్తాబైన గురప్పస్వామి ఆలయం

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామ పంచాయతీ పరిధిలో గల ఎస్‌ఎం పేటలో యాదవులు కులదైవంగా భావించే గురప్ప ఆలయానికి ఘన చరిత్ర ఉంది. కాగా, ఈ ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో తాడువాయి తదితర గ్రామాలకు చెందిన దాతల సహకారంతో గత మూడేళ్లుగా సుమారు రూ.95 లక్షల వ్యయంతో పునర్నిర్మించారు. ఈనెల 8వ తేదీన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభం ప్రతిష్ఠ నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. ఇందులో భాగంగా గ్రామంలో 36 మంది 41 రోజుల శివమాల ధరించి నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ఆలయంలో చివరిసారిగా 2014లో ఉత్సవాలు నిర్వహించగా 11 ఏళ్ల తర్వాత ఇప్పుడు ఆలయాన్ని పునర్నిర్మించి వేడుకలు జరపనున్నారు. ఇక ఆలయ సన్నిధిలో ప్రతిష్ఠించనున్న రాతి ధ్వజస్తంభాన్ని గ్రామస్తులు ప్రత్యేకంగా తయారు చేయించారు. గ్రామంలో ఇదే తొలి ధ్వజస్తంభం కావడం విశేషం. ఈ ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన గోపిని రామిరెడ్డి తన వంతు కర్తవ్యంగా రూ.11లక్షలకు పైగా విరాళాన్ని అందించారు. విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం సుమారు ఐదువేల మంది భక్తులకు అన్నదానం చేయనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

ఆలయానికి విరాళం అందజేత

ఎస్‌ఎంపేటలో గురప్పస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య –రాంబాయమ్మ దంపతులు బుధవారం రూ.90 వేలు విరాళాన్ని ఉత్సవ కమిటీకి అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ గట్టు ఉపేందర్ ఉత్సవ కమిటీకి రూ.20,016 విరాళం అందజేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు వేనేపల్లి వీరబాబు, రాయిల సాయికుమార్, మాలోతు బాలు, వెంకన్న, సంజీవ, సైదులు, శ్రీను పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దప్పుల బహూకరణ

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖకు పలువురు దాతలు బుధవారం 20 డప్పులను బహూకరించారు. గ్రామానికి చెందిన తోట చలమయ్య జ్ఞాపకార్థం కుమారుడు తోట రాజేష్‌కుమార్ ఎనిమిది డప్పులు, గడ్డం నాయుడు జ్ఞాపకార్థం కుమారులు గడ్డం కపిల్ భరద్వాజ్ ఆరు డప్పులు, గుడిపాటి ఎల్లయ్య జ్ఞాపకార్థం కుమారుడు గుడిపాటి వెంకటేశ్వర్లు ఆరు డప్పులు అందజేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనకయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన రామారావుకు సత్కారం

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండకు చెందిన మామిడి రామారావును విద్యా విభాగంలో వెల్ ఎడ్యుకేషన్ అండ్ పీస్ కౌన్సిల్ సంస్థ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఆ సంస్థ నిర్వాహకులు గత నెల 31న ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బుధవారం కోదాడ ఐజేయూ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చలిగంటి మురళీ ఆధ్వర్యంలో రామారావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో పల్లపు శ్రీనివాస్, నకిరికంటి కరుణాకర్ ఉన్నారు.

‘బీసీ కులగణన బూటకం’

గరిడేపల్లి : రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన బూటకమని బీసీ సంక్షేమ సంఘం, బీజేపీ జిల్లా నాయకుడు జనిగల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2014 సమగ్ర కుటుంబ సర్వేలో 51 శాతం ఉన్న బీసీల సంఖ్యను ప్రస్తుత సర్వేలో 46 శాతానికి కుదించటం దుర్మార్గమైన చర్య అని అన్నారు. తిరిగి హైదరాబాద్‌తో సహా రీ సర్వే చేసి అప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సిగ్నల్ లైట్లు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

గరిడేపల్లి : గరిడేపల్లి నుంచి హుజూర్‌నగర్ వెళ్లే హైవేపై అబ్బిరెడ్డిగూడెం క్రాస్ రోడ్డు వద్ద నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, స్పీడ్ బ్రేకర్లతో పాటు సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయించాలని అబ్బిరెడ్డి గూడెం గ్రామస్తులు కోరారు. ఈమేరకు బుధవారం గరిడేపల్లి ఎస్ఐ నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

వేపలసింగారం మాజీ సర్పంచ్ హౌస్ అరెస్ట్

హుజూర్‌నగర్‌రూరల్ : మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో హైదరాబాద్‌కు వెళ్లకుండా మండలంలోని వేపలసింగారం మాజీ సర్పంచ్ అన్నెం శిరీషా కొండారెడ్డిని పోలీసులు బుధవారం ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు.

పూర్తిస్థాయిలో రుణమాఫీ వర్తింపజేయాలి

మఠంపల్లి : రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ వర్తింపజేయాలని సీపీఎం సీనియర్ నాయకుడు శాగంరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. బుధవారం మఠంపల్లిలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సీపీఎం మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి మాళోతు బాలునాయక్, నాయకులు సయ్యద్‌రన్ మియా, కె.వెంకటరెడ్డి, పొడిశెట్టి రాము, తిరుపతయ్య, రవి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దు

నడిగూడెం : తెలియని నంబర్లతో వచ్చే ఫోన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ చిన మల్సూర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. యువత మత్తు మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రిన్సిపాల్ వాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.